ఆంధ్రీ సంజీవినీ గ్రంథమాల 6.

సంపాదకుడు

మొసలికంటి సంజీవరావు.

బృహద్బలవ్యాయోగము.

(గద్యనాటకము.)

MILTON'S
SAMSON AGONISTES

IN TELUGU

గ్రంథకర్త

మొసలికంటి హనుమంతరావుగారు, బి. ఎ. ఎల్. టి.,

మహారాజా కాలేజి, విజయనగరము.

1st Edition 1000 Copies.

 [వెల 0-8-0.

PRINTED AT THE L. I. P. PRESS, VIZAG.

1925.

ఆంధ్ర సంజీవినీ గ్రంథమాల 6.

సంపాదకుఁడు

మొసలికంటి సంజీవరావు.

బృహద్బలవ్యాయోగము

(గద్యనాటకము.)

MILTON'S
SAMSON AGONISTES

IN TELUGU

గ్రంథకర్త

మొసలికంటి హనుమంతరావుగారు, బి. ఎ. ఎల్. టి,

మహారాజా కాలేజి, విజయనగరము.

1st Edition 1000 Copies.

 [వెల 0-8-0.

PRINTED AT THE L. L. P. PRESS, VIZAG.

1925.

ఆంధ్ర సంజీవినీ గ్రంథమాల.

సంస్థాపకులు: (1) కీ. శే. గుమ్మా శ్రీరామకవి.

(2) శ్రీయుత గుమ్మా సన్యాసిరాజకవి.

(నరసీపట్టణము.)

రాజపోషకులు.

(1) మ॥ గా॥ రా॥ పూసపాటి కుమార వేంకటపతి రాజుగారు
బి. ఎ. డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటు, విశాఖ
పట్టణము

పోషకులు.

(1) మ॥రా॥రా॥ మొసలికంటి కామేశ్వరరావు పంతులు గారు,
జాయింటు ప్రొప్రయిటరు, అల్లిపురము ఎస్టేటు,
విశాఖపట్టణము.

(2) ,, వేపా విజయరామమూర్తి పంతులుగారు,
బి ఎ బి ఎల్. విశాఖపట్టణము.

(3) ,, ఆకెళ్ల సూర్యనారాయణరావు పంతులుగారు
బి. ఎస్ సి, విశాఖపట్టణము

(4) ,, మంగిపూడి కామయ్య పంతులు గారు,
ఎమ్. ఎ ఎల్. టి., వైస్ ప్రిన్సిపాల్, ముని
సిపల్ కాలేజ్, విశాఖపట్టణము.

పీ ఠి క.

ఆంగ్లేయ విద్వత్కవియగు 'మిల్టను' రచించిన 'సామ్సను ఆగొనిస్టస్' అను నాటకము సుప్రసిద్ధము. బైబిలు నందలి కథాంశము మూలము. క్రమవశమున 'యూదులు' 'ఫిలిస్టైను' లను జాతివారి వశమైరి. 'సామ్సను' యను మహాపురుషుఁడుదయించుననియు, ఆతని కారణమున వారి పారతంత్ర్యము తుదముట్టుననియు దేవదూత తెలియఁబలికెను. మహాపురుషుఁడట్లులే జనించెను. దైవాంశ సంభూతుఁడగు నమ్మహాపురుషుఁడనేక బలాఢ్యుఁడై, దినదినప్రవర్ధమానుఁడగుచు, దేవదానవులను సరకుఁజేయక నిరాయుధుఁడై, సాయుధులగు శాత్రవానీకములను పెక్కుసారులు పరిమార్చి, రిపుపక్షమునకు భయంకరుఁడు, స్వపక్షమునకు హర్షంబును జేకూర్చుచుండెను. ఆతని బలమున దమ పారతంత్ర్య శృంఖలములు తెగునని యూదులు సంతతానంద మగ్నమానసులై నిరీక్షించుచుండిరి.

అట్టి బ్రహ్మచారి యొక మందబుద్ధియై శాత్రవుల కన్యకను గ్రహించి, మోసపోయెను. సహస్రసింహబలుఁడగు బ్రహ్మవ్రతుఁడు దేశోద్ధరణకై దివ్యపురుషుని సంకల్పిత మార్గము విస్మరించి రెండవసారి సహితము శాత్రవుల కన్యకనే పరిగ్రహించెను. తుదకయ్యది ప్రాణసంకటముగ పరిణమించెను. ఆతనిచే పెక్కుసారులు పరాభవింపఁబడిన శాత్రవులు ఆతని

యసాధారణ యమానుషబలుఁ [illegible] సాహసమొయ్యదియో యూ
రసి, యాబ్బలము హరించి, ఆతని వశీకరించుకొనవలయునని మా
యోపాయము నాలోచించిరి. వారి దుష్ప్రయత్నములకు దో
హదమొసంగుటకు వృద్ధుల భార్యయు సమ్మతించెను.
నాటఁగోలె, [illegible] నటియించుకై [illegible]లామె
ప్రయత్నించి, [illegible] భ్రమించి, [illegible] నిష్ఫలమనోరథ
యగుచుండెను. [illegible] వృద్ధ
లాగ్రహానలజ్వాలలకు [illegible] [illegible] నాం
గి పట్టుపిడక. "[illegible] లపురుషవరిం
చుచు, [illegible] రుచిరూపుచు,"
మగనిగట్టు [illegible] సరించి,
ఆతని శిర[illegible] ఏవాఁడు
కేశఖండనము [illegible] యమానుషబలం
బును [illegible]. [illegible] బేలయై
యొటి[illegible] [illegible] చుండిన
శాత్రవులు [illegible] సమయ[illegible] సొచ్చి,
కేశములను [illegible]. [illegible]గల కా
ర్యము ఆ [illegible] [illegible]లాడి మ
గని [illegible]. [illegible] [illegible]బుస్సమని
రౌద్రోద్రేకము [illegible] లదు? అట్టు
లే, బలహీనుఁడైన వృద్ధులుఁడును ఏమియు ప్రతిక్రియ నా
సరింపఁజాలనివాఁడాయెను. అంతకాలము [illegible]మియు నొనరింపఁ
జాలక [illegible] నురీణులైయుండిన [illegible] గొంపోయి,
[illegible]పై కండ్లు పొడిచి, [illegible] బడద్రోసి, నికృష్ట

పుటనుల నాతనికి నియోగించుచు, పరిపరి విధంబుల పరాభవించుచు, సంతుష్టాంతరంగులగుచుండిరి.

దుర్గంధబంధురమైయుండిన శాత్రవ కారాగృహమున కాయక్లేశముల నందుచుండిన బృహద్బలుడొకనాడు బానిసమొనర్పుటచే గడు డస్సి "తత్సమయోద్భూత విషాదోపశమనమునకై" యొక చల్లని ప్రదేశమున విశ్రమించి, తన యవస్థ గాంచి విలపించును. అయ్యదే కథాప్రారంభము

మిల్టను రచించిన నాటకమున కిబృహద్బలవ్యాయోగము అనువాదము. పాత్రలయొక్కయు, ప్రదేశములయొక్కయు నామము లొక్కింత సందర్భోచితముగ మార్పంబడినవి. విద్యార్థులకును, పాఠకులకును, ప్రేక్షకులకును సమానముగ నానందదాయకముగ నుండుననెడు సంపూర్ణ విశ్వాసముతో నీ చిన్న నాటకమును బ్రచురించుచున్నాము.

ఐ. ఎల్. పి. ముద్రణాలయాధిపతులును, తమకెంత పనియున్నను కోరినంతనే నీ గ్రంథము నతిత్వరితముగ నచ్చువేయించిన మా బాల్యస్నేహితులును అగు మ॥రా॥రా॥ కొచ్చెర్లకోట వేంకటరావుపంతులుగారు మాకెంతయు వందనీయులు.

పెద్దపిఠ,
విశాఖపట్టణము
2-6-25.

మొ॥ సాంజీవరావు,
సంపాదకుడు.

ఆంధ్రసంజీవని గ్రంథమాల.

(1) 0-4-0 ప్రవేశరుసుము చెల్లించి, పేరు నమోదు చేయించుకొని, మేము ప్రచురించు గ్రంథముల నన్నింటిని గొను వారు శాశ్వతపు చందాదారులు.

(2) సం॥ రమునకు నాలుగైదు గ్రంథములు వెలువడును.

(3) మాగ్రంథము లన్నియు చౌకధరల కొసంగ బడును.

(4) మాచందాదారులకు మాగ్రంథములన్నియు తగ్గింపు ధరల కొసంగబడును.

(5) 'పోస్టు, వి పి' వగైరా ఖర్చులను చందాదారులే భరింపవలయును.

(6) సంవత్సరమునకు రు 3 లు ముందుగా చెల్లించువారికి 'పోస్టు, వి పి' వగైరాఖర్చులను మేమే భరించి గ్రంథములను బంపెదము. గ్రంథముల ఖరీదు కూడ వేఱుగా నొసంగ నక్కఱ లేదు.

(7) సంవత్సరమునకు రూ 25 లు ముందుగా చెల్లించు వారు పోషకులుగా గణింపఁబడుదురు. మాగ్రంథములన్నియు వారికి నుచితముగ నొసంగఁబడును.

(8) సంవత్సరమునకు రూ 100 లు ముందుగా చెల్లించు వారు రాజపోషకులుగా గణింపఁబడుదురు.

బృహద్బల వ్యాయోగము.

(ప్ర॥ బృహద్బలుఁడు పరిచారకునిచే యూతఁగొని)

ఓయీ, పరిచారకా. ఈ చీకుబృహద్బలుఁ డింకొక రెండడుగులు గొంపోమ్ము. శీతలచ్ఛాయాసమృద్ధంబులగు భూమీరుహములున్నఁగాని యిచ్ఛామంతుని వేశించి విహరింపరాదు. ఉష్ణరితఃమన్ననో, ఆతపాతాపసంబునచే దిక్తెండు లన్యాయమునఁ గొమరారు. అయ్యో! సంకెలలువహించి, చెఱసాలములలయందుఁ గాలి క్రొచ్చుచు, బానిసయైనట్టివారలలో నొకఁడనై పనిచేయునపుడు విరామ మొకింత గలిగెనేని తత్సమయోద్భూత విషాదోపశమనమునకై యట విశ్రమించుచుండును. (నడచి బండపై విశ్రమించి) ఆహా! తాపాపనోదమొనరించు నీ వాయుసంచార మెంతో మనోహరముగానున్నది. పరిచారకా! నీవిక నేగుము. (పరిచారకుఁడు నిష్క్రమించును)

నేఁడు గ్రామదేవతామహోత్సవము జరుగు కారణమున సెలవొసంగవలెనని రాజశాసనముగుటచే నేనిట విశ్రమించుటకు సమయము చిక్కినది. (ఆలోచించి) అయ్యో! స్వస్థతయనునది శరీరమునకుఁ గొంతయుండిన నుండునుగాని

మానసమున కెక్కుడిది. ఒంటిపాటున నుండునా, యెట్టిమహో న్నతపదవినుండి, యెట్టిహీనదశకుఁ బాల్పడితినో యను విచారమువలన జనించు తలఁపులు మధుకోశమునకు మధుకరములు వలె నామానసము నావరించి యెరియించుచు. హా! భగవంతుఁడీ నాపాడుజన్మమునుగూర్చి రెండుసారులేల మజ్జననీజనకులకు భావిసూచనఁగావించె. మోసపోయి, గాసిఁజెంది, చీకునై, హాస్యాస్పదుఁడనై, దేవదత్తమగు బృహన్నలమును దానిసమున వినియోగించుచున్న నన్నుఁగూర్చి మహాత్మార్యములు చేయనున్నాఁడని యెట్టుల నిర్దేశింపఁబడియె. మఱియు, నిజదేశోద్ధారకుఁడ నగుదునట! ఆదేశోద్ధారకుఁడిపు డెచ్చటనున్నవాఁడు? విఫలీకృత నేత్రుఁడై, కారాగృహనిబద్ధుఁడై, రిపుసేవావిస్మృత భుజోద్వేలుఁడై, స్వదేశ యశోవర్ధనుఁ డగువాఁడు, స్వదేశ యశోవర్ధనుఁడయ్యె. (నిట్టూర్పువిడిచి) అయ్యో! దైవసంకల్పము నెంత చులుకనఁ జేయుచుంటిని. అయ్యాదివిధమున నే పరిసమాప్తినొందునేమో? అయిన నన్యుల వాకొననేల? ఒక్కకొంత వలవలయేడ్చుచుఁ బలుకు షండితనముఁజూపినంత, బలప్రాప్తి సుప్తిచ్యుతిప్రకారము లెఱింగింపరాదను దైవనియమము నతిక్రమించిన నేను నన్నుఁగాక యన్యులవాకొననేల? ఆహా! మహాబలునియందును నెంతటి మనోదౌర్బల్యము! కాకేమి. తెలివిపొందెదుఁగఁ బలము నిష్ప్రయోజనము. అమేయమై సుస్థితమైన నగుఁగాక. నేర్పరితనమునకు దోసిలొగ్గవలసి

నదే. కార్యనిర్వహణ సమయమున బలము బుద్ధి ననుసరింప వలెఁగాని యసహాయశూరతకాఁ దగదు. కావున నది యింత పటిదియేయని చెప్పుటకై భగవంతుఁ డద్దానిని గోళములఁ దగిల్చె. భావాతీతమగు దైవసంకల్పమునపై నలుకవహింపనే టికి? మత్కర్మవశంబున నాబలమే నాకు శత్రువై జన్మజన్మము లకైనఁ దీరని దుఃఖములఁ గల్పించినది. ఎన్నికష్టములకై విల పించువాఁడ ఓయంధత్వమా! నీవాఁడనై మనుటకంటె, శృం ఖలితుఁడనైనను, తిరిపరినైనను, జరాభార పీడితుఁడనైనను మేలు. రమ్యములగు సృష్టివైచిత్ర్యములను వీక్షించుచు దుఃఖ మును మఱతునన్న, నట్టిపుణ్యమునకు నోచనైతినే క్రిమికీట కాదులకన్నఁ దక్కువనైతిఁగదా. అవి ప్రాకినచేని, సకలవస్తు సందర్శనలాభముఁ బొందునుగద పరాధీనుఁడనై, స్వపరజన దూషణ దోహపాకర్మాధీనుఁడనై జీవింపవలసిన నాకును వాని కిని మఱికానేక పొంతరనున్నది. నేను జీవచ్ఛవంబను. అబ్బా! మధ్యందిన మార్తాండకిరణ ప్రభాశోభితమగు లోకము నాకం ధకారబంధురగమటులఁ దోఁచుచున్నదే. సర్వవ్యాప్తిఁ గాంచిన యో కిరణరాజమా! యీపొడు బృహన్నలు నేలవర్జించితివి. నానొసటఁ బ్రొద్దుపొడుచుచున్నదో. దినకరాది నామాభిశో భితుఁడగు సూర్యభగవానుఁడేల దయగలుగదాయె. తేజమా త్మకు ముఖ్యము. ఆత్మతేజోమయుండట. అట్టి యాత్మ స ర్వాంగములయందు నుండునంట. ఆయనచోఁ దేజమున కొ

క్క యంగమే స్థానమైయుండనేల? అది విశీర్ణమైనచో నాగుణమును సహింపవలసినదే. అటులఁగాక స్పర్శమువలె దేహమంతటను వ్యాపించియుండినచోఁ బ్రతిరోమకూప మొక్కొక నేత్రమై చూచుట కెంత వీలుఁగొల్పును. శరీరముండునంతఁదనుక చక్షురింద్రియమున కెట్టి భంగము వాటిల్ల నేరదు. నేత్రములు పోయినను బ్రాణమాత్రావశిష్టుఁడనై యంధకారమునఁ బొరలాడవలసివచ్చునా? అయ్యో! దుర్భరము, దుర్భరము. అంధుఁడనై, క్రూరశాత్రవానీకమునకుఁ జిక్కి, వారిచెలగాటములకుఁ బ్రాణసంకటములు పడుచు, బానిసీఁడనై జీవించుటకష్టము-మిక్కిలికష్టము- (వినుటకభినయించి) ఏమిది, అడుగులచప్పుడు వినవచ్చుచున్నది. ఎవరోయని వితర్కింపనేల. నాదైన్యమును జూచి సంతసించుచు, నుపాలంభన వాక్యముల బాధింపవచ్చుచున్న శాత్రవులే.

వసంతుఁడు—(ప్ర) ఆతఁడే బృహద్బలుఁడు. ఎంతమార్పు. ఎంతమార్పు. కింకరవృత్తికిందగు సమయోచితవేషము ధరించి, యంగవిన్యాసముఁ బాటింపక, నిస్పృహుఁడైయుండె. ఈతఁడు బృహద్బలుఁడగునా? దేవదానవ మానవాదులఁ జీకికింగొనని మాబృహద్బలుఁడగునా? తనుత్రాణాది పరికరాలంకృతములగు పాలస్థాన సేనానివహముల నిరాయుధుఁడై పరిమార్చి, నాయకుల ఖరశల్యభల్లమున సంహరించి వ్రపద్వారమూడఁ

దన్నిన మహాసత్వ సంపన్నుఁడగు నాబృహన్నలుఁడేయగునా? హా బృహన్నలా! నీదాస్యమునకై చింతిల్లుదునా, లేక, నీయంధత్వమునకై పొక్కుదునా? కారాగృహావాసమునకుఁ దోడుగ నంధత్వము ప్రాప్తించుటచే నాత్మకుఁ బదార్థవిజ్ఞాన మావంతయు లేకపోయె. నా మనోదౌర్బల్య ప్రతిబింబద్యోతికా! నీదశా విపర్యయము నిరుపమానము. సుశీలతాసమన్వితుఁడవై, లోక స్తుతి పాత్రంబుగ లోకమేలఁదగువాఁడవగు నీకన్నను బ్రదికి చెడినవారలుందురే.

బృహ—గాలివలన నస్పష్టములయ్యును నెవ్వరియో కొన్ని మాటలు వినవచ్చుచున్నవి.

పవం—అమేయబలపరాక్రమా, మిత్రమా! నేను వసంతుఁడను. మహాకష్ట సంనష్టమానసుఁడవగు నీకుఁ బరమహితోపదేశమునఁ దదుపశమనముఁ గావింపవచ్చితిని.

బృహ—అయ్యా! నీరాకవలన నాకు మేలు కలుగుఁగాక! మిత్రధూర్వహు లిట్టివారుగదా యని యిప్పుడు తెలియనయ్యె. కలిమికి మూగుదురు. లేమికి విరియుదురు. ఎట్టికష్టము లను భవించుచుంటినో గననయ్యెగదా. పురుసంతాపకారియగు నంధత్వమిపుడన్యథా పరిణమించుచున్నది. వారిశుఁ డసమర్థుఁడై నావను శిలాభగ్నము గావించునటులఁ బరమేశ్వరుఁ చోదిత

మగు రహస్యమును బుడి బుడి యేడ్పులను నమ్మి వ్యక్తీకరించిన నాకీహీనదశయందు దృష్టియుండినచో నీవేమిటులఁ గాంచఁగలుగుదును. బృహద్బలుఁడు తగినశిక్ష ననుభవించుచున్నాఁడని మన జనులాడుకొనుచుందురుగదా! బలమునకుఁ జాలని బుద్ధిఁగలవాఁడనగుటచే నిట్టివ్యథల కధీనుఁడనైతిని.

వసం—బృహద్బలా! అది యంతయు భగవద్విలాసము. మిక్కిలి బుద్ధిమంతులే స్త్రీలచే వంచితులైరి. నీవు ఖిన్నతనొందవలదు. కాని మిత్రమా! నీవు పాలస్థానకన్యకను వివాహమాడనేల యని మాత్రము జనులనుకొనుచున్నారు.

బృహ—పాలస్థాన కన్యకయన్న నాతలిదండ్రులకును దక్కిఁగలవారికి ననిష్టమైనను దైవసంకల్పమని యెఱింగి మొదటిభార్యను గ్రహించి మోసపోయితిని. పిదప దేశోద్ధరణకిదయే పరమేశ్వర సంకల్పితమార్గమని దలఁపుచుఁబడి యీ ద్రోహురాలిని, నీపాపాత్మురాలిని, నీపూరుషహంత్రిని, నీమంజుభాషిణిని జేకొంటి. దానినవలసినదేమి బిత్తరపుమాటలకు లోనై యకార్యమొనరించిన నేనే కృతాపరాధుఁడను.

వసం—మిత్రమా, బృహద్బలా! పాలస్థానికుల శిక్షించుటయందు నీ వెంతయు నేమఱికయున్నాఁడవు. కాని యార్యభూమి యింకను బరాధీనమై యున్నదిసుమా.

బృహ—ఆర్యా! నేనేమి చేయుదును ధార్మికప్రధానుఁడై, ఖాత్రిత్రభోగోపయుక్త కాంతాకర్షణదక్షుండగు దేవవ్రతుని చందమున, నార్యజనసంఘ స్వతంత్రతా నిధానాప్తి కారణార్థ మరిచనూ మహీరుహ కుఠారుండనై, విజయలక్ష్మీసహితంబుగ నరుదెంచిన నన్నాదరించి, మత్సమర్పిత రమా పాణిగ్రహణ మహోత్సవమునకుత్సహింపక, మదనునయవాక్యములు పెడచెవులఁ బెట్టి, తరుణమును బోఁబెట్టిరి. అనంతర మప్పాలస్థానయోధులు సేనాసమన్వితులై మనరాష్ట్ర మాక్రమించి నేఁబోడగానసుకతమున దేశమును ధ్వంసముఁ గావించిరి. అయ్యాది దుర్భరంబగుడు నన్ను వారిబారి కప్పనఁ గావించిరి. హస్తన్యస్తనూత్రములు మహాగ్నినల జ్వాలారేఖలంబోలి దుస్సహములై దోఁచినఁ గొండొక పరికరముఁ గొంచి శత్రుసైన్యములఁ జిందరవందరఁ గావించితి. అప్పుడైనను నాకుఁ దోడ్పడియుండినచో గాజీపుర సామ్రాజ్యలక్ష్మి యనార్యదేశాంతఃపుర వధూపాదపీఠికావహనముం గావింపకుండునే? రాష్ట్రములు పాపభూయిష్ఠములై స్వాతంత్ర్య పరాఙ్ముఖములగునప్పుడు తజ్జనులు కష్టసాధ్యమగు స్వాతంత్ర్యముకన్న సంప్రాప్యమగు పరాధీనత్వమే మేలని తలఁచి, దైవప్రేరితుఁడై రాజ్యోద్ధరణాభిలాషుఁడగు వానిని గార్పణ్యబుద్ధితోఁ జూచి, తత్కృతమహత్కార్యముల సరకుసేయమియు సంభవించుటయుప్రసిద్ధమే.

వసం—నిజము దేశచారిత్రములందిట్టివిగలవు.

బృహ—ఆర్యా! నావిషయమట్టిదే. కాని దైవశాసనము నెడ నుపేక్షాభావమెంతమాత్రముఁ దగదు.

వసం—బృహన్నలా! ఈశ్వరవ్యాపారములు నిష్కళంకములు. నరులకు విశ్వాసనీయములు. నాస్తికమతావలంబు లన్యథా తలంచెదరు. మఱికొందఱు, దైవము పరస్పరవిరుద్ధములగు సూత్రము లుపపాదించుచుండును గాన వానిని నిరసింప వచ్చుననియుఁ దలఁచి జ్ఞానలేశముచే యదార్థమును గ్రహింప నేరరు. కాని భగవంతుని సూత్రరచన లోకులకొఱకుఁ గాని తనకుఁ గాదు. వలసినయెడ వర్తింపఁజేయఁగలఁడు. లేనియెడ నివర్తింపఁగలఁడు. మిక్కిలి వితర్కింప నేల. మంజుభాషిణిదే నేము. (లోనికిఁ జూచుచు) బృహన్నలా! నీతండ్రి మానసాకుఁడు మెల్ల మెల్లన నడుగులిడుచు, నెఱసిన శిరోజములు తూఁగాడ వచ్చుచున్నాఁడు.

బృహ—హా, దుఃఖము దుర్భరము. నా గాదిలి తండ్రి వచ్చుచున్నాఁడట.

మాన—ఆర్యదేశీయుఁడవగు నో మహాపురుషా! పూర్వతేజస్వి, మీపాణిమిత్రుఁడగు మత్తనూభవునిఁ జూచు కుతూ

హాలముతో వచ్చిన ప్రియంపువాఁడవగు నీతో సముఖుగ రాఁజాలక వెనుకఁబడితిని. మాకుట్టుఁడెటనున్నవాఁడు?

వసం— నిరుపమాన ప్రతాప తేజోవంతుఁడగు వాఁడనూనచింతా సంతాపిత మానసుఁడై యున్నాఁడు.

మాన— హా-హాకుమారా, హాబృహన్నలా! ఎంతవ్యత్యాసము దోచెడినిరా. దుర్నిరీక్ష్యమే. దుస్సహమే. అసాహాయ్య పరాక్రమమున బరబలబలాహక ప్రభంజనుఁడవై, యవి జేయుఁడవగువాఁడవు పోఁతనుండు ముప్పచ్చునైన నూర్చుకొన లేని యసమర్థుఁడవైతివే. ఛీ, క్షత్ర్యబలము విశ్వాసాపాత్రము. మానుషము ప్రమాదబంధురము. వ్యర్థము. ఉత్తమగతులకై పుత్రునిఁగోరి పడసినపుడు జనులనేకవిధముల నన్నుగ్గడించి నాతో వారును సమ్మోదితాత్ములైరి. కాని యిప్పుడీ తండ్రి కష్టమున కెవ్వరేమిచెప్పఁగలరు? సుఖముఁ గాంక్షింప దుఃఖము సమకూఱెఁ కారణజన్ముఁడై తేజరిలినవాఁడింతలో నింతటి భ్రష్టుఁడై బానిసీలతో బాఁటు కారాగృహవాసక్లేశమునకగ్గమయ్యె! ఒకవేళ దైవమీతనిఁ బొరపాటున నిర్జీవితునిఁ గావించెనేమొ. అయిననేమి తనతప్పునకై మత్తనయుని శిక్షించుటా. కొన్నికార్యములేవి గాని చెగాడని క్షమింపవలయుఁ గాని కఠినశిక్షాపాత్రునిఁ గావింపనగునే!

బృహ—తండ్రీ! భగవంతు నెత్తి పొడువనేల? సర్వము మత్కృతాపరాధఫలమే. తరుణి యొక్క మాయావాగురులఁ జిక్కి పరమరహస్యమగు భగవద్వాక్యమును వెల్లడించిన దుష్టబుద్ధినగు నాకు సర్వము ననుభవనీయము. ప్రథమకళత్ర మింతటి మోసకత్తియో యీ ద్వితీయయు నంతకుమించిన మోసకత్తె. స్వదేశాధికారులొసఁగఁజూపిన విత్తమున కాశించి, మనోభవవికారములఁ జొక్కఁజేసి మాయాసముద్రమునం ద్రోయ నుద్యమించె. రహస్యమునకై మూఁడుసారులు ప్రయత్నించినది. కాని యత్యంత గడుసు పోకడలును, నిశ్చయ ప్రయత్నములను గ్రహించినవాఁడనై స్వధర్మచ్యుతుఁడఁ గానైతిని. నాలవసారియన్ననో, నిరుపమాన సౌందర్యోదారతారుణ్యప్రభాభాసుర సురనారీపరివృతయై తపోవిఘ్నముఁ గావింపవచ్చు రంభా ప్రఫుల్లాంభోజదళాయతాక్షియో నాఁగవచ్చి సర్వకాల సర్వావస్థలయందును విధి విరామములేక వలపులు పచరించుచు, నర్మోక్తులాలించుచు, ప్రణయకోపము రుచిచూపుచు మానసము హరించెను. ఒక్కమాటచేఁ ద్రుటితములగు కాంతా మోహపాశంబులఁ దప్పించుకొననేరక కాంతా కింకరుఁడనైతి. కులగౌరవోపద్రవకారకా! నీ దుర్బుద్ధికి దుష్టవిధిని దండింపఁబడుచుంటివి. ఇట్టి పేలికలు కట్టి యాఁడిగ మొనర్చినను మేలుగాని, యమానుషమై, యపయశోభాజనమగు కాంతాలోలత్వమునఁ బ్రదుకుట యధమాధమము. దీనిని మించినది

కృతాపరాధ ఫలాయమాన వికారాకారవిస్ఫారసంజాత సంతాపానల లేలిహానమగు నీయంధత్వము.

మాన—నీభార్యా పరిగ్రహప్రకారము నాకు నచ్చలేదు. భగవదుద్దేశ్యవిధమున శత్రునిర్మూలమునకిదియే తెఱఁగని యెఱిఁగించితివి. ఇది యెంతవఱకునిజమో యేనెఱుఁగఁగాని యదియే నీదుఃఖములకన్నిటికి మూలకారణమని తెలియవచ్చుచున్నది. తనయా! నీయపరాధమునకు మించిన దండన మనుభవించితివి. అనుభవించుచున్నాఁడవు. ఆహా! ఇంకను ననుభవింపనున్నాఁడవు. నేఁడట గ్రామపురమహాజనులు నీపై విజయమొసఁగిన కారణమున గ్రామదేవతకు మహోత్సవము చేయుదురట. సర్వలోకారాధ్యుఁడని తలఁచు మీపరమేశ్వరుఁడెంత పాటివాఁడు, మా గ్రామదేవతయే సకలాధిష్ఠానదైవతమని యుప్పొంగుటకు సమయము వచ్చెఁగదా. ఇదంతయు నీమూలముననే. ఇంతకంటె నెక్కుడు కష్టమేమి?

బృహ—తండ్రీ! నిజము. దైవము కానివానికి దేవత్వమొసఁగించుటయు, దేవుని సంకుచితప్రభావునిఁ జేయుటయు, నేతత్ప్రత్యక్షపాతకుల కపనమ్మకము పుట్టించుటయు నేయొనర్చిన ఘోరములే. నిద్రయెఱుఁగక, శాంతిఁగానక పరితపించుచుంటిని. గ్రామదేవత బీరములుపల్కుచు పరమేశ్వరునకుఁ బ్రతిపక్షయై తానెంత విజృంభించుచుండినను, భగవంతుఁడొక్క పరి లేచి, మ

హింసఁ బ్రకటించి, తచ్ఛిరోభగ్నముఁగావించి నిఖిలలోకపాలకత్వము వ్యక్తీకరింపఁగలఁడు.

మాన— పుత్రా! ఊఱడిల్లుము నీమాట ఫలగర్భితమగుఁగాక. కాని నే నెంతకాలము నిన్ను విడనాడియుందును? గాజాపురసామంతులతో ముచ్చటించియుంటిని. ధనవ్యయమునఁ గార్యము సాధింపవచ్చునని దోఁచుచున్నది.

బృహ— తల్లీ! అట్టిప్రయత్నముల మానుము. మత్కృతాపరాధమునకై నాకీయనుభవము కానిమ్ము. మిత్రరహస్య బహిష్కృతియే సంఘాభిమానబాధకమై స్వగౌరవ నాశనకారి యగునపుడు ఆజ్ఞావిధేయవిహీనత నీశ్వరరహస్యమును వెల్లడించినచోఁ జెప్పరాని దుర్గతులఁబడుట యబ్బురమే?

మాన— దుఃఖార్ణవమగ్నుండవై తెంపువహించుటకంటెఁ బశ్చాత్తాపతప్తుండవగుట లెస్స. శిక్షావిమోచనము దుర్ఘటమైనను నాత్మరక్షణము పరమధర్మము. లేక సర్వము దైవాధీనముఁగావించి పరులనైన నీకై ధనము వెచ్చింపనిమ్ము. మరణమే కర్తవ్యమని తలఁచువానికన్నఁ గృపాకటాక్షమభిలషించి ప్రాణదానమునకై మొఱ్ఱోయనెడువానినే దయాసముద్రుండగు భగవంతుఁడు మన్నించును. జీవహింస దైవదూషణముకంటెను దగనిది. కుమారా! నామాట వినుము. నిజపదార

వించ సేవాపరత్వమున నిరస్తకిల్బిషుండవై కృతార్థుండవగుట కిదియే మార్గమని భగవంతుం డూహించెనేమో.

బృహ—వేదవేద్యుని కృపామృతవృష్టికై యెన్నడు వేచి యుందును. కాని తండ్రీ! ప్రాణరక్షణమనియదే? ఈశ్వర ప్రసాదసంజాతుండనై, యసామాన్యబలోదగ్రుండనై, విదగ్ధవ ప్రాయములుగ నతి మానుషకృత్యములొకకొన్నిం గావించి, హితాహితాంబుజోత్పల దివాకరుండనై యొప్పారి, తుదకు, గర్వపరిపూరిత మానసుండనై, శృంగారచేష్టామోహితుండనై, కాంతాజఘనలాలసుండనై, దైవరహస్యము లారండాధీనము లుగావించి, బలము చెడి, యవమానమొంది, శత్రుసంకటము లకుం జిక్కిన నాకుం బ్రాణరక్షణమెందులకు?

మాన—కుమారా! నీసుగుణము లేనెఱుంగనివా. మృదు మధుర రసాస్వాదనమొల్లక నిర్మలసలిలము లే గ్రోలువాండవు. వెల్లిజనులారోగ్యాభివృద్ధియగునని, మత్తుపదార్థముల సేవించె దరు గాని నీవెట్టిదోషమెఱుంగని మహాబలుండవు.

బృహ—అగును. అయిన నేమిఫలము? దొంగనంపి దొర ను లేపినచందమాయె కనులుపోయి, ధృతిదూలి, మానభంగ మొందిన నావలని ప్రయోజనమేమి? గృహాగ్నిం సేవించుచు, చూపకులకు వింతంగొల్పుచు నుండుటకంటె నే మనదేశమున కుం జేయునదెద్దిగలదు? ఈకురులు పాడువడిన ఖలాగారములై

నే నిరాధారమునఁ గృశించువఱకు నిటు లుండవలసినదే. కావున నో తండ్రీ! సర్వదుఃఖాపహారిణియగు మృత్యువాసన్నమగు దనుక నిట్లనే యుండఁగలను

మాన—తనూజ! పాలస్థానసంహారమునకై యొసఁగఁబడిన బలమును దత్పరిచర్యకై వినియోగించెదే? ఎంత హేయమగు బ్రతుకు బ్రతుకుచున్నను స్వగృహమందుండుట మంచిది. నీవు వేడినంతనే నిర్జలప్రదేశమున జలము పుట్టించిన భగవంతుఁడు దృష్టినొసఁగి నిన్నుఁ గృతార్థుఁ జేయలేఁడె? కానిచో నీబలమును నీకేశములయందాతఁడింక నుంచనేల?

బృహ—తండ్రీ! నాకు వేఱుగాఁదోచుచున్నది. చూపా, తిరుగ రానేరదు. ప్రాణమా, మిక్కిలి నిలువనేరదు. ఆశలా, అడుగంటినవి. మంచియో, చెడ్డయో జీవము చరమావస్థఁజేరినది. అచిరకాలముననె పరమశాంతి నొందెదఁగాక!

మాన—చింతామహాంబునిధినుండి సర్వదాహములగు దురూహబడబానలకీలలు వెడలుట సహజముగదే. నీవెట్లున్నను, జనకవిహిత విధాయకోపాయము లారసి ధనమొసఁగియో, కటి యెవ్విధముననో నీవిమోచనకై పాటుపడక తప్పదు. నీవు నీహితవాక్యముల నూఱటఁగనుచుండుము. (నిష్క్రమించును.)

బృహ॰— విచారార్ణవతరంగమాలికలు, శరీరాశ్రితములై యుండక యాత్మపీడన మొనరింపనేల? తీరనివిజలై, లోలోన చెలరేగుచు మనోవ్యథలుగ్లానినాపాదించెడిని. ఎట్టిసిద్ధౌషధమై నను, నెట్టి మలయసమీరమైనను దీని నుపసంహరింపనేరదే. నిద్రాదేవి నన్ను విడనాడి మృత్యువు నాశ్రయింపుమని బోధిం చుచున్నది. అయ్యో! దైవోపహతుఁడనైతి. హా, పరమేశ్వ రా! పుట్టించినదినీవ. పెంచినదినీవ. అవాఙ్మానసగోచరములగు మహత్కార్యము లొనర్పంజేసినవాఁడవీవ. అట్టి నీవు నన్నిపు డు విడనాడి పూర్వపరాజయమాత్సర్యమున ననేకవిధముల బాధించుచున్న శత్రుమధ్యమునఁ జీకుతనమనుభవింపఁజేయు చుంటివి. సుగతికాపించుడునందునా, యయ్యది గగనకుసుమమ య్యె. ఈనీయుని కడసారిప్రార్థన మాలకించి దుఃఖశాంతికై మృత్యుసమాగమఫల మాశీర్వదింపుము.

వస॰— మిత్రమా! క్షమయే నిజమగు మనోదార్ఢ్యము. కష్టములు సంప్రాప్తించునపుడెట్టి యోర్పుతో నుండవలెనో మన శాస్త్రము లుద్ఘోషించుచునేయున్నవి. దుఃఖయగువాని కయ్యవి స్ఫురింపవు. సర్వము దైవాధీనమని యెఱింగినఁగాని మనోవ్యథశాంతముండదు. కులదైవమవగు నోపరాత్పరా! గం ధర్వాద్యుత్తమగణంబులను, బత్ర్యాదధమగణములను బాలించు నప్పటి సమబుద్ధిమాని పరస్పర విరుద్ధములగు సూత్రములఁ

పాలించినచోఁ దాళుటకు మానవుఁడెంతపాటివాఁడు? నీవియోగమున జనించి, వరలాభోన్నతుఁడై, దేశక్షేమంకరుఁడును, ద్వదీయ యశోవిస్తారకుఁడును నగునటుల జగన్నుతకార్యములొనర్చిన ప్రతాపవంతుని విసర్జించుట పాడియే? అట్టి జనసంభావితుఁడగువానిని వనాలకూల నడగించుటయేఁగాక, నేఁడతనకు మించినశిక్ష విధించి చుల్కనఁగా వించుదువు. మఱియు, శత్రువశంవదునిఁగావించి రణనిహతునిఁగనో, దానిసీనిఁగనో గావించెదవు లేదేని దుష్టప్రభుత్వపుంబాఱికి సమర్పించుదువు. ఇవియుఁ దృప్తిఁగొల్పలేని దారిద్ర్యమునకో, వ్యాధికో బాధించెదవు. అకారణముగ సంగవైకల్యాది కష్టములను ఘటించెదవు. ఇంతయేల, సర్వము దుఃఖాంతముగనే పరిణమించుచుండుటచే ధర్మాధర్మవివక్ష లేనటులఁ దోఁచెడిని. లోకైకసార్వభౌమా! ఈపురుషసింహుని పరిస్థితావస్థ నొక్కసారి విలోకించి కరుణఁగొనుము. (శ్రోనికిఁ జూచుచు) అవచ్చువారెవరు? మానవాంగనయో, నాగకన్యకయో! మేలుదుకూలములు ధరించి, చేలాంచలముపవనాహతిని సందడింప, నొయ్యారపుంబ్రోవయి, మందగమనయై, ఓరఁజూపుచు, తావులు వెదజల్లుచుఁ, జేటికాద్వితీయయై వచ్చుచున్న యువ్వనిత ఫాలస్థానపుస్త్రీవలెఁ దోఁచుచున్నది. బృహద్బలా! ఎవరోయని సందేహింపనేల? నీభార్యాలలామయగు మంజుభాషిణి.

బృహ—నాభార్యా! నాద్రోహురాలు ఎంతకేలరాదిచ్చె దవు?

వసం—బృహన్నలా! వచ్చుచున్నది. అచటనాగి నిన్నుఁ దిలకించుచుఁ బలుక నుద్యమించుచున్నది. అయ్యో! శిరము వాల్చి మంచుబిందువులస్రవించు శిరీషపుష్పమువోలె, నేత్రోత్పలములనుండి బాష్పకణములు రాల్చుచు నంశుకముచే దడియొత్తుకొనుచున్నది. మిత్రమా! మాటాడుటకు మరల నుద్యమించుచున్నది

మంజు—నాథా! నీవెంతకోపింతువో యను భయమున నడుమడుమ తడబడుచు, మనమురియాడుచుండినను వచ్చితిని. నీవు కోపించుట తగవే? సర్వము నింతవిపరీతముగాఁ బరిణమించినందుల కశ్రుధారార్ద్రశరీరనై పశ్చాత్తాపమొందుచున్న నాపై దయరాకున్నది. అగ్గలంబగు మిథునానురాగము గలదాననగుటచే నీవెంతకోపింతువోయనియైన జంకక, నీసుందరవదనారవిందము దర్శించి, మదీయ ధూర్తప్రవర్తనచే వాటిల్లిన కీడుఁ దొలఁగించి, నీచిత్తమునకైన యలజడి మాన్పఁగోరి నీదుస్థితి నెఱిఁగెడుదాననై వచ్చితిని.

బృహ—ఓసీ, ఘాతుకమృగమా! పోపొమ్ము. నీవలెఁ బతులను గికురించుకులట లుపచరించు మాయలివియని నేనెఱుఁగుదును. పశ్చాత్తాపమొందినటుల, ఖిన్నదనంబొప్పుభంగి వేడికో

లుగావించురీతి, సక్కటికముఁ బూనినతెఱఁగున, దుష్టబుద్ధి మాటినవిధమునఁ గపటములు పన్ని మగనియొప్పను బరిశీలించి, లోపముల నెఱిఁగి, తమ సహజగుణము నంతటఁ జూపెదరు. శరణాగతత్రాణ బిరుదాంకితులగు బుద్ధిమంతులే పయోముఖ విషకుంభములఁబోలు మత్తకాశినులచే నుత్తలపాటుఁ జెందిరి. నావలె నికృష్టత నొక్కపరింబొరయరే! మద్వృత్తి మనస్సు యదృష్టాంతలక్ష్యమై తరతరములు నిలుచునట్లొనర్చితివి.

మంజు—బృహన్నలా! ఇటు వినుము. నా నేరమత్యల్పమని గాని, సకారణమని గాని వాదించుటకు రాలేదు. ద్వేషబుద్ధితోఁ గావింపలేదని నీకు నాటఁబలికి, నీమాత్సర్యము తగ్గించుటకో, క్షమాపణవేడుటకో యొసర్పవచ్చితిని. ఇతరుల గుట్టుమట్టలను దెలిసికొని వానిని వెల్లడించుట మాస్వభావము. ఇది నాదోషమైనయెడల, వేడినంతనే రహస్యము వెల్లడించుట నీదోషము కాదో. ప్రథమదోషివి నీవు, పిమ్మట దానను నేను. శత్రువులకుఁ బ్రకటించుట తప్పే. కాని బేలను నీవు నమ్మవచ్చునా? కావున నిదియంతయు నీమూలముననే గాని నామూలమునఁ గాదు. దోష ముభయులయందును గలదు. కాన నాపైఁ గాఠిన్యము వహింపఁదగదు. వహించుదువేని లోకముచే విశేషముగా నిందింపఁబడుదువు. మఱియు నొక కారణము చెప్పెదను వినుము. నేను నీయందమితానురాగము గలదాననగుటచే

నీచంచలస్వభావము చూచి పరాంగనాపరుఁడవగుదోయని తలఁకి, మోహబద్ధునిఁ గావించుటెట్టులోయని యోచించి, యాలోచించి, రహస్యమును స్వీకరించి సన్ను మదాజ్ఞానువర్తినిఁ జేయుటయే మంచిమార్గమని నిశ్చయించితిని. అయినచో రహస్యమును వెల్లడింపనేల యని శంకింతువేమో వినుము చెలిపాలనుంచుటే గాని యేకీడును దలఁపమని మా పాలస్థానాధికారులు వాగ్దానమొసఁగియుండుటచే, నీకు స్వేచ్ఛావిహారము దగదనియుఁ నది యుండినచో దుష్కుపనులు గావించెదవనియు, నందుఁ గీడువాటిల్లినయెడ భర్తృవియోగానలమున మ్రగ్గవలసివచ్చుననియు, బంధీకృతుఁడవైయైనచో గాఢాలింగనాద్యంగజ విహారములఁ బరిపూర్ణమగు సౌఖ్యము నీవలనఁ బడయఁగలుగుదునని యు, పేరునకుఁ బాలస్థానికులకధీనుఁడవైనను నిజముగ నావలపులదాసుఁడవగుదువనియు నెంచి వారిమాటకంగీకరించితిని. ఈవాదము కొందఱకు రుచింపకపోయిననేమి. కామశాస్త్రసమ్మతము. మోహావేశమున నిట్టియాపదలు సంభవించుటయు, నయ్యవి క్షమింపఁబడుటయు లోకవ్యవహారరూఢములు. జగదేకబలశాలివని ప్రథగాంచితివి గాని, లోకైకక్రోధనుఁడవను సడిఁ గాంచకుము.

బృహ.—ఈమాయలాఁడి జాణతనమున నన్నెత్తిపొడుచుచున్నది. పశ్చాత్తాపతప్తవు గాక కేవల దుష్టమతివై నీనోరే చె

ప్పుచున్నది. మదాచరణ మనుసరించితినిగదా ప్రేలుచుంటివి. నన్ను నేనెట్టుల క్షమించుకొనుచుంటినో, నిన్ను నట్టులనే క్షమించెదను. బేలతనమునఁగాదె నీవిట్టులఁగావించుట. ప్రతిపక్షులిచ్చెదమన్న ధనమున కాశించి వగనిని వంచించుట బేలతనమే? బేలతనమే విశ్వసనీయమగు హేతువయ్యెనేని నిముబోలు నగరూపశార్దూలములఁ బట్టఁబగ్గములుండునే? ఆహా! మోహామట. ఓసీ క్రూరకర్మురాల! దుర్దాంతక్రోధావేశమం నా కొనక మోహమ్మున నీనోరెట్లాడె? మోహితుఁడైనవాఁడు మోహింపకుండునే? మోహమునకు మాలు రోతపుట్టించిన యోప్రేలరి! ఇంకను నిన్ను మోహించుట? మొండిమాటలాడి నేరమును గప్పిపుచ్చుకొనుదువే!

మంజ—బేలతనమెంత హాస్యాస్పదమగు కారణముగఁ దోచుచున్నది. నన్నొప్పించుటకై వారెన్ని యిచ్చకములాడి, యెన్ని పన్నుగడలుపన్నిరో నీవు వినియుండినయెడ, నెంతటి ధీరచిత్తుఁడైన నన్యథా యోచనర్పఁజాలఁడని నీవే యొప్పుకొనెదవు. మాపురపాలకులును, పురాధిపతులును నాకడకువచ్చి, యడిగి, యాజ్ఞాపించి, భయముఁగొల్పి, కలవంత మొనర్చి. సంఘధర్మమనియు, మతసమ్మతమనియు బోధించి, మతస్వాములచేఁ జెప్పించి, మాగ్రామదేవతావిరసనకారుల విట్లు గావించుట న్యాయమనియు, కీర్తిదాయకమనియుఁ బరిపరివిధము

ల ముచ్చటించిరి. అప్పుడే నేమి చేయఁగలము? బద్ధానురాగనగు టచే వెంటనే ప్రత్యుత్తరమీయనేరక లోలోననవితర్కింప నారంభించితి. ఎంతయోజించినను స్వలాభమునకై స్వధ ర్మమతిక్రమింపరాదను న్యాయమునకుఁ గట్టుపడక తప్పినది కాదు.

బృహ—ఓసీ, కలటా! నీకు తర్కముల పర్యవసానము గ్రావ్యాము. నీకు మతము మతధర్మములు కావలసివచ్చెనా? నీవలపే నిజమైనచో నీకల్లల యొనర్పఁజాలుదువు? శత్రుపకన్య కైనను వివాహమాడి నన్ను ఘనముగఁ బ్రేమింపనే? నీమా టఁదోసియఁజాలక నాప్రాణపదమగు రహస్యమును వెల్లడింప లేదే? అట్టి నేను మీవారలకు విరోధినిఁ గనుక నీకును విరోధి నని? చండాలురాల! నన్ను భర్తగాఁబడయనేల? శత్రువుగా భావింపనేల? నన్నిపుడుద్వాహమైతివో యతనండియు మన ధీనురాలవుగాని, నీతలిదండ్రులకును, నీదేశమువారికిని నధీను రాలవు కావు. నేఁజేఁబడినపుడే నీవును వారికి వేఱఁబడినదాన వగుట. మద్యధోపాయము లరయువారు, జనసంఘమును విధ్వంసము గావింపనెంచువారు మఱియెడ బద్ధవైరులగు తేఁటచి వారిని నమ్మరాదు. మఱియు మీ దేవతయు నాకు దేవతయే? కపటోపాయమునఁ దన దేవత్వము స్థిరపఱచుకొనఁజాలు దైవము దైవమే? అట్టి దైవము నారాధింపరాదు. అట్టిదైవ

మనిన భయమొందరాదు. పైపూతను బోఁబెట్టినంతనే రమణీయమగు వస్తువు వికృతాకృతి యగునట్లు, నీయుక్తు లసంబద్ధ ప్రలాపములని యెఱిఁగినవారికి నీకలుషితస్వాంతము గోచరింపకమానునే?

మంజు—బృహన్నలా! స్త్రీలు తమవాద మెంతబలముగల దైనను మాట నేర్పరితనమునఁ బురుషులకుఁ జాలరు.

బృహ—అట్లయినచో నాకీయవస్థయేల? తప్పించుకొనలే నితరి నిటులనే భాషించెదరు.

మంజు—ఇట్లొనర్చిన మద్వాంఛా పూర్తి యగునని భావించి వివేకవిహీననైతి, నాథా! క్షమింపుము. దుష్ప్రబోధితనై యొనర్చిన దుండగములకుఁ బరిహారార్థముగ నుపకృతిగావించుటకు వీలొసగుము. మానవపతే రిదానికై పెల్లువగవనేల! ఖేద మొందకుము కనులుబోయిన నేమాయె. అవి యుండుటవలనఁ గలిగెడు ముప్పు లేతప్పును. ఇతరేంద్రియములు దత్తరుచితసుఖము లొడగూర్చి బ్రదుకును సముభవయోగ్యముఁ గావించును. అధికారులతో మాటాడి నిన్నస్మద్గృహంబునకుఁ గొంపోయెద. పునస్సమాగమ సౌఖ్యార్ణవవీచికాందోళితమానసనై, యనురాగ రసోదంచితమగు శ్రద్ధవహించి, సంతోషపూర్వకముగా భవత్పరిచర్య గావించుటకు నీచరణదాసిని నేనున్నదా

నఁగదా. మత్కృతాపరాధజమగు దుఃఖమును మఱచి కడదాఁక మితిలేనిసుఖమనుభవించుట కేమికొఱదువ?

బృహ.—నీవెవరు, నేనెవరు? నాపై నీకు ప్రేమయేల? ఇట్లనుభవించుచుండియు నీకపటములింకను దెలియకపోవలయునా? నీమాయాప్రచారములిట సాగిరావు. భువనైకవీరుఁడనై లోకస్తుతగుణాలంకృతుఁడనై, దిగంతవిశ్రాంతయశోవిశాలుఁడనై భాసిల్లినకాలమున నే భర్తయనియైనఁ దలఁపోయక, యేవగించి, చులుకనచేసి, యమ్మి విడనాడిన కులటాశిఖామణివి, యంధుఁడనై, పరాధీనుఁడనై, పరిభవక్షుభితుఁడనై, లజ్జాతరంగితాంతఃకరణుఁడనై బొరలాడు నిప్పుడేమి గావింపఁజాలవు?

మంజ.—ఒక్కసారి నిన్నంటి మనోహరస్పర్శసుఖమనుభవింపనిమ్ము.

బృహ.—ప్రాణములపై నాసవీడితేని: స్పర్శానిలప్రేరితక్రోధానలంబునకిం ధనమవుకానేల? అచటనుండియే వేడికొని పొమ్ము. క్షమించెదను. నీపేరు చిరస్థాయిగాఁజేసిన ద్రోహబుద్ధినిఁగూర్చి విలపింపుము. భర్తృద్రోహమొనర్చి గడించిన ధనముచే భర్తృవియోగమును మఱవుము. పొమ్ము.

మంజ.—నేనెన్నివిధముల భాషించినను సుంతయేని పట్టు విడువకుంటివి. నిన్నుఁ ద్రిప్పఁజాలుట ఝంఝామారుతమును

బట్టఁబోవుట. మహాసముద్రము నాపసెంచుట. గాలివాన మహాసముద్రమును గలగుండువెట్టి చెలియలికట్ట నతిక్రమింపఁ జేయునట్టి ప్రాబల్యము వహించియును గొంతవఱకిఁ జల్లారును. కాని నీకోపమణుమాత్రమేనియుఁ దగ్గునటుల లేదు నిన్నెంత వేడినను లాభము లేకున్నది. వేడినకొలఁది మఱింత దూషించుచు నపయశము చేకూర్చుచుంటివి. ఇఁక నీజోలియేల?

నీకరుణ వడయఁగోరి మత్కృతములు దోషములంటివి గాని యిక నట్టి పొరపాటుమాట లాడుదానఁగాను. లోకమునంతను మెప్పించు సామర్థ్యమెవ్వరికినిఁ గలుఁగదు. ఎట్టి కార్యమునైనను గొందఱు శ్లాఘించెదరు. కొందఱు దూషించెదరు. ననుఁబోలు క్షాత్రకర్మరాలు త్రికాలంబుల నుండదని మీభూములవారు నిందావాక్యములాడినచో, తనభర్త తనదేశనాశుఁడగుటను భార్యాధర్మమును బోనాడి తన రాష్ట్రమునుద్ధరించిన దేశాభిమానురాలగు విక్కాంతామణినిబోలు కాంతా మణి గలదేయని మద్వంశీయులెల్లరు నన్నాచంద్రార్కము వినయావనతోత్తమాంగులై పూజించెదరు. దైవభక్తి ప్రహ్లాదునియందును దేశభక్తి మంజుభాషిణియందును జూచి యభ్యసింపవలెనని మెచ్చుకొనెడు జనముల సన్మానములు గైకొనుటకు శంకింపనేల? నావిఖ్యాతి నసహనబుద్ధితోఁ జూచువారు, వారలే యనుభవించెదరు. ఇఁక వామార్గము ననుసరించెద. (నిష్క్ర-)

వసం—విరహపుఁబురుగు విక్రమించినది. అబ్బా! ఆకాంత మనస్సెంత విరహపూరితమైనది.

బృహ—అయ్యో! పోయినదానిని బోనిమ్ము. ప్రాణపద మగు రహస్యమును బహిరంగించిన నాకు మఱియు మఱియుఁ దాపము ఘటించువాఁడై పరమేశ్వరుఁ డీయుచ్ఛ్రాలినియ్యెడ కంపెను.

వసం—మిత్రమా! ఈమంజుభాషిణి తన సౌందర్యప్రభావమున నీదనువు నంపాదింప సాహసించినది. మనస్సెంతయో గాసిఁజెంది విముఖతనహించినఁగాని తత్ప్రభావము .నిరోధింప రాదు

బృహ—అయ్యో! వసంత! ప్రణయకలహములు శృంగారాంతరములై పరిణమించును గాని భర్తృద్రోహమునకు గత్యంతరముండునే.

వసం—బృహన్నలా! స్త్రీలు పురుషులను మోహించుటకుఁ గారణ మిదమిద్ధమని చెప్పుటకు వీలు లేదుగదా! సుగుణములనుజూచి కాంక్షించెదరో, బుద్ధిమంతులని కామించెదరో, సాహసాంకులని మోహించెదరో, వాక్చాతుర్యవంతులని వలచెదరో, బలాఢ్యులని మరులుగొనెదరో, సుందరాంగులని యభిలషించెదరో, శాకదక్ష్యము గలవారని చెట్టపట్టెదరో తెలి

యుదు. ఇవియే నిజమగు కారణములగునేని నీయట్టివానిని వలచి వర్జించు చపలచిత్తయుండునే? కార్యాతురుఁడగు బ్రహ్మ విశ్వమోహనమూర్తులొసఁగుటనో సదసద్వివేకమొసఁగమఱచె. నిక్కమగు వలపుచూపుటే దుర్లభము. చూపినచోఁ గొలదికాలమో, యపాత్రులయందుగనో, పరిణయమునకుఁ బూర్వము సర్వగుణభూషితయగునది తదనంతరము ధూర్తగృహిణియై బాధింపనువచ్చును. శృంగార మంత్రమాయామోహితునిఁజేసి యధోగతిపాలు గావింపనువచ్చును.

హృదయాధినాథుని హృదయకుహరమున హాయిగ వసించుచు, భర్తృవీక్షణముల మెలఁగుచు, జన్మజన్మములకైనఁ దత్పరిచర్యనే గోరుచు గృహలక్ష్మియై వెలఁగెడు నర్ధాంగలక్ష్మినిఁ బడయు కుటుంబియే కుటుంబి. గృహమున నిత్యకల్యాణమును, మనమున నిత్యానందమును నెలకొనియుండును. ఇట్టి మహనీయుఁడెట్టికుతంత్రప్రయోగమునైనను జీరికింగొనని మనోబల సంపన్నుఁడేయైనచో నానావనీనాథ కోటీర శోభా విభ్రాజిత పాదపంకేరుహుఁడును, గాధేయ మాయాధ్వాంత భాస్కరాయమాన సుస్థిర సత్యవ్రతాచరణ శీలుఁడును నగు హరిశ్చంద్ర క్షమావల్లభునిగంటె నెక్కుడు దేవేంద్రభోగములనుభవించుటకుఁ దగియుండఁడే?

కావున నో బృహన్నలా! కాంత సన్మతించినను మాని నను మగఁడెన్నటికి నామెపై నిరంకుశప్రభుత్వము నెరపవల యునని యే బ్రహ్మవ్రాత. దానంగాని యంతరాయములు మాయింపఁబడవు. ఇంక నేనేగెద. (లోనికిఁజూచి) గాలివాన చిన్నెలు గోచరించుచున్నవి.

బృహ — ఎండ మిక్కుటముగ నున్నదినమున నేగదా వానకై నిరీక్షించుట.

వసం — సాధారణవర్షముగా దోయి.

బృహ — తెలియఁజెప్పిన దోసమా? కష్టములుగట్టెక్కును.

వసం — వచ్చునది మరుసాయకముగాదు. యమదండము. (చూచి) అదిగో, వానినడకయే చెప్పుచున్నది. హాలాహలుఁడే. ఎంతకండకావరము. ఏమియు గ్రహింప వీలుగాకున్నది. మంజుభాషిణి వచ్చినపుడును నిటులనే యాందోళనమొందితిమి. వేషము స్నేహభావము సూచించుచున్నను, బొమముడిపాటు తిరస్కారభావము వెలువరించుచున్నది.

బృహ — ఎటులైననేమి నాకై వచ్చుచున్నాఁడు.

వసం — తెలియఁగలదుగదా. అయ్యో! హాలాహలుఁడు వచ్చినాఁడు.

హేలా—(ప్ర) బృహన్నలా! నిన్నెదుర్చుటకై రాలేదు. కాని నీవిట్లనాథుఁడవుగా నుండిన బాగుండునని తలఁచెద. నేను గాజాపురమునుండి వచ్చిన హేలాహలుఁడను దానవుఁడను. నీవు మహాబలుఁడవనియు, నతిమానుషక్రియా నిర్వహణ ప్రతాపశాలివనియు వినినప్పుడెల్ల నిన్నును, నీప్రతాపమును జూడవలెనని మనమువ్విళ్లూరుచుండెడిది.

బృహ— చూచుటకన్నఁ జవిచూచుట మేలు.

హేలా—మాటలలోనే భుజాస్ఫాలనము గావించుచుంటివి. ఇంతకాలము కావిసమొనర్చినను చేతుల తీటతీయలేదే. ఖరశల్యముతో సైన్యముల నుఱుమాడిననాఁడే నుండినయెడ నీశల్యమేమి యొనర్పఁజాలియుండునో! అఁ—నేనయ్యాహవమునఁ బాల్గొనుటయు నీవింతవఱకు జీవించియుండుటయునా! చిరతరామానవైరానలమంతటితోఁ జల్లారి పాలస్థానము పశ్చాత్తపమై పరిఢవిల్లుచుండును. ఇప్పుడొనర్చుటకు నీవంధుఁడవగుటచే సమయుద్ధమునకుఁ దగవు.

బృహ—బీరము లేల? ఓపినంతయుఁ జేయుము.

హేలా—ఛీ! గ్రుడ్డివానితోడనా యుద్ధము! మఱియు, స్నాతుఁడవైనఁగాని స్పృశింపనర్హుఁడవుగావే.

బృహ—ఓరీ! క్షుద్రమతులగు మీపురాధిపతులు గావించు మన్ననయిది. నానా చమూసమేతులై సంగ్రామరంగమున జయింపనేరక, కపటోపాయధురీణులై, భార్యాభర్తల విడఁదీసి, భార్యకు ధనాశగొల్పి, తన్మూలమున భర్తను బంధించిన మేటిమగలుమీరు. ఓరీ తుచ్ఛదానవా! నామాటవినుము. తప్పించుకొని పలాయమానులమగుటకు పిఱిశేనిస్థలమేర్పఱుచుకొందుమేని నాయంధత్వమొక లోపముగానేరదు. అప్పుడు మనకు సమయుద్ధము చెల్లును. నీవెట్టియాయుధములు దెచ్చికొనినను సరే. నాకొక్కగుదియ చాలు. ప్రాణత్యాగమగుటకుముందు 'నేనీయుక్కటి యుద్ధమున కేల సాహసించితి నోపరమేశ్వరా' యని పలవరించుట కెడమొసఁగదనులే.

హాలా—ఓరీ బృహన్నలా! శస్త్రాస్త్రాది మహాయోధులాంఛనములఁ దూలనాడుటకు నీవారెట్లాడెరా? భగవత్ప్రసాదితమగు బలము తలవెండ్రుకలఁ జిక్కియుండెనని చెప్పుటకు సిగ్గు లేదురా?

బృహ—తులువా! మీవలె నేను జనగర్హితములగు విద్యల నభ్యసింపనే. లోకైక శరణ్యుండగు భగవంతుఁడే నాకు శరణు. ఈముంగురులువానిపని తీరునందాక మున్నిటులమున విరాజిల్లు. మీగ్రామదేవతను జేరి, పాదములపైఁబడి, నీయప్రమేయత్వము సరకు సేయని పాతకిని వధించి నీనామము విశ్వవి

ఖ్యాతము గావించుటకై తగు వరములొసంగుమని వేడి, వరగర్వోన్మత్తుఁడవై రమ్ము. అప్పుడు మనదైవముల తారతమ్యము వెల్లడియగును.

హేలా— వెంగలీఁడా! నీభగవంతుఁడు నిన్ను విడనాడెనని తెలియవేల? స్వజనవియోగమును, శాత్రవాధీనతయు, నంధత్వప్రాప్తియు, కారాగృహఖేదమును, తుచ్ఛదాస్యము, ఖరసహవాసమును గలుగఁజేసిన దైవమును నమ్మెదవేల? వీరోత్తంస భుజాకౌక్షేయ దర్వీకరరాజమునకు నీయపవిత్ర ప్రాణానిలాశనంబయోగ్యము గాదే. క్షుద్రాధమసర్పమున కర్హాభోజనము.

బృహ— ఓరీ మందబుద్ధీ! నాయపరాధమున కీవిపత్పరంపర లుచాలవు భగవంతుఁడు సంతతసన్మార్గవర్తి. ఆపద్బాంధవుఁడు. దీనావనదీక్షాపరతంత్రుఁడు. శరణాగతవత్సలుని నమ్మి నిన్నిదే ద్వంద్వయుద్ధమునకుఁ బిలచువాఁడ. ఉభయదేవతాసమర్థత విశదమగును.

హేలా— పరప్రాణాపహరణాద్యసాధారణ పాపభూయిష్ఠుఁడవు. నిన్ను రక్షించునని నమ్ముచుంటివా!

బృహ— మేటివాక్శూరుఁడవు. ఆదోషములెట్లు నిరూపించెదవు?

కీలా—మాబాణనిసీఁడవై చిక్కి తప్పించుకొనఁబోఁజాచు ట దోహబుద్ధిగాదే? ముప్పదిసైనికుల వధించుట వధముగాదో. మృతులై పడియున్నవారి సర్వస్వము తస్కరించిన చోరుఁడవుగావో.

బృహ—నావైవాహికమహోత్సవము మీయూర జరుపునపుడు నారిహాస్యమును గైకొమ్మని నాభార్యను బాధించుటకై వచ్చిన యాముప్పదిమందిని వధించుట శత్రుసంహారముగాని పాపకార్యమే? శత్రుధనస్వీకారము పరార్థగ్రహణ మహాపాతకమెట్లు సంఘటించును? మీరు మమ్ముల జయించితిరని గర్వింపకుఁడు. మీకు జయమొసఁగిన ఖడ్గము మాకును జయమొసఁగకపోదు. సాంఘిక నిబంధనాతిక్రమణము గావించితినని దలఁచి యస్మద్దేశస్థులు నన్ను విడనాడిన విడనాడుదురుగాక. అరినిగ్రహైకోత్సాహపూరిత మానసుఁడనై వైరము పాటించి నన్నొక సామాన్యునిఁగాఁ దలంపకుము. ఝంఝానిల సదృశ ప్రతాపోదయమున దిగ్విజయాభిలాషినై, యన్య రాజన్యపాలనా సంక్షుభిత మాతృదేశోద్ధరణ బిరుదాంకితుఁడనై యొప్పారు నీశ్వరప్రసాద సంజాతుఁడనని సంభావింపుము. నైలింపవాహినీనివహారక్షిత సుధాకలశాపహరణ ప్రవీణుఁడై, కద్రూద్రోహ వాక్యానుగన్యా కుమార కేష్టావిరచిత మాతృదాస్యాంబుధ ప్రభంజనుఁడగు వైనతేయ నిఁబోలు నన్ను, మేఘాలవదు

ద్వీదగ్ధులై, పరప్రభుత్వ కృపాపాత్రులని గావించిన యస్మద్దేశ యవాసులు, వారలే యాత్మగౌరవహీనులు. కావుననే నేటి పలుకుకు బరసేవను బేదవడి బడలుచుండిరి. పరమేశ్వర సంక ల్పిత స్వరాజ్యస్థాపనా ధురంధరుఁడనగు నేనెట్లు నాపట్టు విడఁగలుగుదును? భవచ్ఛమూవిజృంభణ కేమి? కాంతావాక్శ రాహతభగ్న మనోరథుఁడను గాకుండినచో నేటికిఁ గృతార్థుఁ డను గాకుందునే? ఓరీ, దానవా! చీకునగుటచే మేటిపోటరితన మునకుఁ జాలకపోయినను, నీపాటి సాహసమునకుఁ జాలుదును. ఇదే ముమ్మారు పిలచుచుంటిని. ఓపుదువేని రమ్ము. రారమ్ము.

హాలా—ఓరీ, మదాజ్ఞానువర్తీ, అస్మత్పాదసేవాపరా యణ! నీతోడి పోరున కేయూరుఁ డిచ్ఛగించునురా?

బృహ—వాచాలా! కాలుదరచుటకురా వచ్చితివి? కూడ వచ్చినవాఁడవు చూచిపొమ్ము. దగ్గఱకురమ్ము.

హాలా—శ్రవణవిదారణములగు మాటలు వినుచున్నను హ స్తయుగ్మము నీప్రాణాపహరణమున కుద్యోగింపకున్న దేలకో?

బృహ—నిన్నాపువారెవరు. చరణములు పాశబద్ధములై నను ముష్టి నీకై యెదురుచూచుచున్నది. ఆలసించెద వేల?

హాలా—ఓరీ, బృహన్నలా! నీమొండితనము మాన్పుట కుపాయమిది కాదు.

బృహ — సంకెలలున్న నేమి? వచ్చి నీపైఁబడకమున్నఁ బరుగొనఁబొమ్ము. పౌరుషపువాసన యెఱుఁగని యామవాకాయము బరువుఁజేటు కొట్టి పడఁగొట్టిరో, యుంకించి విసుగఁ ద్రోచిరో గపాలమోక్షము గావించెదను జూడు.

వాలా — ఓరీ! కుర్రీ! నీకుఁ బశ్చాత్తాపమొదవు కాల మాసన్నమగుచున్నది. కాచుకొనుము. (నిష్క్రమించును.)

వసం — మిత్రమా! వేదన భరాందోళిత మందీకృతగమనుండును, లజ్జావనతశిరస్కుండును, కోపఘూర్ణిత మనోవికారాచ్ఛాదితముఖ వికాసుండునునై దనుజకులావతంసుఁడదే పోవుచున్నాఁడు.

బృహ — వీఁడు గాదా దానవసంఘమంతయు నిటుఁ జొత నూపినను భీతిల్లువాఁడను గాను.

వసం — వయస్యా! వీఁడా సామంతులకడ కేగి యేమేమి ప్రేలాడునో.

బృహ — కల్లలైనను విశ్వసనీయములుగ నుండవలయుఁగదా. కయ్యముమాటఁ దలఁపెట్టినచో నీవేల సమ్మతింపవైతివను పూర్వపక్షమునకు నుత్తరుఁడు కావలయుఁగదా. వీఁడు కయ్యమునకియ్యకొనుట కలలోనిమాట. లాభప్రదమగు నా పరిచర్యయే గోరుదురేని యెక్కుడుదండనము విధింపఁగ, ఓ

ధించెదరో వధించినవారగుదురు. మరణదండన విధించువారు నాకుఁ బరమమిత్రులు. శిరశ్ఛేదమే కర్తవ్యమని విధించుదురేని పౌలస్థానమునకు మహాప్రళయము సంభవించెనని తలఁపుము.

వస — మిత్రమా! రాజ్యపాలనమున బలమే రాజనీతిగ గణించి, సాధుహింస నొనర్చుచు, బాధాచరణైకశీలుఁడగు ప్రభురాక్షసుని పొడవడఁగించుటకు సాధనములు రెండు. దైహికమగుబలము, మానసికమగుక్షమ. బలసంపద పొదలించో రాజ్యకంటకుని గీటడఁగించి, చిరతరామేయ సంతాప తప్తమానసులగు సజ్జనుల నుద్ధరింపవచ్చును. యోగివ్యాధ్యానగమ్యమగుక్షమ, మనోబలానర్ఘమణికపోపలము. అయ్యది బాహ్యాభ్యంతర శత్రుసంహారమొనర్చును. బృహన్నలా! నీకారెండునుగలవు. కావున నిరుపమానుఁడవు. కన్నులు లేనికారణమున క్షమావంతులకుఁ బలమానికమవగుదువుగాని, బలాదాకృష్టవైరి విజయోత్సాహ ధురీణులలో నగ్రస్థాన మలంకరింపఁజాలవు. (లోనికిఁజూచి) అయ్యో. బృహన్నలా! ఇఁక నీ తాపమునకు మేరయుండునట్లుఁ దోచదు. ఎవఁడోయొక రాజభటుఁడధికారచిహ్నితమగు గదియఁగొని, కార్యాతురత నెటుఁగిఁ జెడుచూపుఁ బ్రసరించుచు నిన్ను సమీపించుచున్నాఁడు. సందేశమ నాయతమై ధారాసమగ్రమై యుండనోపు.

భటుఁడు—(ప్ర) ఆర్యదేశీయులార! మాబాంధవుఁడగు బృహన్నలుఁడెక్కడ?

వసం—తగిలియున్న నిగళయుగము చాటిచెప్పుటలేదో? ఆసీనుఁడైయుండు నాతఁడే బృహన్నలుఁడు.

భటు—బృహన్నలా! వినుము. గ్రామదేవతామహోత్సవము మహావైభవముతోఁ జరుపనుంటిమి. జనాహ్లాదకరముగ వివిధవినోదములు కల్పితంబులగు. తదాలోకనాయాత మహాజనసమక్షమున నీబాహుబలమును బ్రదర్శింపవలయు. కాలయాపనము సైచునారముగాము. రమ్ము.

బృహ—మామతవిరుద్ధమగు కార్యమునకు సమ్మతింపను. రాఁజాలను

భటు—నీప్రత్యుత్తర మంగీకరింపఁదగినది కాదు.

బృహ—బహుకళాప్రవీణులగు వినోదగాండ్రనేకులుండ, సంకెలభారముచే నలసి, యూడిగపుఁబనులచే సొలసియున్న నాయొక్క క్రీడావినోదమునే యభిలషింపనేల? నాబాధ లధికముచేయుటకొరకు నెపముగనో, మద్విపదంబుధి మనోహరవిహారపరిదేశమై తనరారుటకునో యిట్లొనరింపఁజూచుచున్నారు. వచ్చినతోవనే పొమ్ము.

భటు—బృహన్నలా! లెస్సగ యోచింపుము. జాగ్రత.

బృహ—ఎట్టికష్టములు పడుచుండిన బాలిసీఁడనయ్యు నకా ర్యకరణమునకు సమ్మతించునట్టి నీచుఁడను కాను. పొమ్ము

భటు—మాప్రభువులు కాలహరణము సహింపజాలరు. గారు. ఆలస్యమువలదు. ఇదియేనా నీనిశ్చితాభిప్రాయము?

బృహ—వేగముగానరుగక యాలస్యించెద వేల?

భటు—ఇందుచే నీకేమి కీడువాటిల్లునోయని విచారమొం దవుచున్నది.

బృహ—విచారము మీకేటులను దప్పదు.

భటు—సరే. (నిష్క్రమించును.)

వస—మిత్రమా! కార్యాలోచనయందు వేగిరపడరాదు. నేటిదనుక నేదోయొకరీతిని వ్యవహారము నడచినదిగాని యి ప్పుడు విరించివచ్చునేమోయని తోచుచున్నది అగ్నికి ఘృతా భిషేచనమట్లుల వారి కోపాలనలమున కీసందేశవాక్యములు ప్రోత్సాహజనకములగునేమో. శీఘ్రపదమగు మఱియొక సందే శము రానోపు.

బృహ—వసంతా! అవిధేయుతను వ్యాతమై కేశములతో పునరంకురితమైన బలమును నపవిత్రమగు తుచ్ఛదేహఘా బహూ

కరణమున కనుమతించి పాపమార్జించువాఁడనే? ఆర్యవంశసంజాతుఁడగు వానికింతకంటె హేయమై, యపవిత్రమై, మతవిరుద్ధమగు పని యింకొకటియుండునే?

వసం—సత్యమే. కాని నీబలమంతయు వారి పరిచర్యయందే వినియోగింపఁబడుచున్నది.

బృహ—ఊడిగ మొనర్చుట తద్దేవతారాధన పరుఁడనగుట కానేరదే.

వసం—అగును. మనఃపూర్వకము గానిచో దోషమే లేదు.

బృహ—నిర్బంధమున్నఁగాని యాజ్ఞ మన్నింపఁబడదు. కాని నన్ను నిర్బంధించువారెవరు? ఆజ్ఞ యెన్నటికి నిర్బంధముకానేరదు. మర్త్యశాసనమునకు వెలిచి వారి యాజ్ఞనే శిరసావహించుచు సర్వలోకారాధ్యుఁడగు జగద్రక్షకునిఁ గికురించుదునేని తత్కృపామృతవృష్టి నాకలవడునే? మహాత్మ్యార్యాచారకార్యాలోకమ్మునపవిత్రస్థలమున కేగినను భగవంతుఁడు క్షమింపకపోఁడు.

వసం—ఇది మిక్కిలి విషమసమయము. ఎటులఁ బ్రవర్తించెదవో

బృహ—మిత్రమా! విచారింపఁబని లేదు. నవనవోత్సాహము పొడముచున్నది. నేనీవార్తాహరునితో నేగెద. మఱి కా

ప్రదూష్యములగు కార్యములొనర్చుటకుఁ గాదుసుమా. మజ్జీవితచారిత్రము నందీదినము సుప్రసిద్ధమై వెలయుఁ గాక. మన్మనోవికారమే భావిఫల ప్రబోధకమైనచో సుస్థిర యశోవిస్తారక. మహాత్కార్యాచరణంబో, మత్ప్రాణాపహరణంబో కాఁగలదు

వసం—సమయమునకే నిశ్చయించితివి. అతఁడు మరల వచ్చుచున్నాఁడు.

భటు—(ప్ర) బృహన్నలా! ప్రభువులు కొండవహారి యాజ్ఞాపించుచున్నారు. ఇచ్ఛామాత్రస్వతంత్రుఁడవై, తత్ప్రభుమనోభీష్టముగ నూడిగము చేయవలసిన బానిసీఁడవయ్యు వారియాజ్ఞ నుల్లంఘించుట దగదు. రయమ్మునరమ్ము. రానొల్లవేని బలిమిని గొంపోఁబడుదువు.

బృహ—అట్లొనర్చుట కెన్నిప్రాణములు బలియొసంగవలయునో. ఓరీభటుఁడా! ఆజ్ఞాబద్ధులగువారికే తదాజ్ఞయనివార్యము. నిశ్చలవృత్తుల కెట్లగును? అస్మద్ధర్మవిరుద్ధములగు కేళీవినోదములాపాదించుటకు వచ్చుట లేదు.

భటు—మేలు, బృహన్నలా, మేలు. (సంకెలవిప్పుచు) ఇఁక నీవు వారిచిత్తము బడసి దాస్యము కాపుకొనెదవుగాక.

బృహ—మిత్రమా, వసంతా! నే పోవుచుంటిని. నీవు నన్ననుసరింప నేల? నీవు వచ్చిన వారి కాగ్రహము జనించునేమో.

అరివర్గవిపాటనపాటవుఁడగు శాత్రవుఁడనదత్తె సమక్షమున నిలుచునపుడు వారెంతగ దురాగ్రహాగ్రహావేశపరులగుదురో తెలియదు. వారుణీవశంవదులై మత్తిల్లియుందురు. భోజనప్రియులగు మతాధికారులు మతవిషయమున్నచో మైమఱచెదరు. ఇఁక జనసంఘపుఁబారవశ్యముగూర్చి ముచ్చటింపనేల? ఎటులకానున్నదో కానమానదు కాని, యాంగ్యకుల కలశార్ణవపూర్ణిమాచంద్రుఁడనై, యీశ్వరకృపా సంజాత యశోఛాదిత హారిపింతమండలుఁడనై, నిజధర్మాచరణైక ప్రసిద్ధశీలుఁడనై, ఘనవిద్యాత్మగౌరవధనుండనై యయోగ్యాచరణమునకుఁ గడంగను. మిత్రమా, వసంతా! ఇదియే కడసారిచూపైనఁ గాఁబోలును.

వసం—బృహన్నలా! నడువుము. దుర్మత ప్రవృత్తవ్యాదయుల మర్దించి, తన నామసంకీర్తనమెల్ల గృహముల నెలకొల్పఁదలఁచి నీయట్టి బాహుబలసమగ్రుండగు భక్తజనావతంసునకార్యజనసంఘాభివందిత పాదసరోరుహుఁడగు నప్పరమేశ్వరుఁడు దోడగుఁగాక!

ఆజన్మప్రవర్ధమాన వాత్సల్యాతిశయోదాహరణాయమాన ప్రకారప్రకటీకృత భవజ్జన్మండగు నయ్యాదిమదైవము నీకుఁ దోడగుఁగాక. రిపుక్షయార్థముగా భవదీయ భుజాదండతాండవితాఖండ సత్వకారణుఁడగు నాభక్తజనక్షేమంక

రాఁడు నీకుఁ దోడగుఁగాక. (లోనికిఁ జూచి) వృద్ధమానసౌఖ్యుఁ డమందగమనమున వచ్చుచుండె నలకో. వికసితముఖారవిం దుఁడై గన్పట్టుచున్నాఁడు. తనయునిఁ జూచు నుత్సాహమున నో, ఆతనియుదంత మెఱిఁగించెడు కుతూహలముననో?

మాన—(ప్ర) కుట్టి, వసంత! మాబృహద్బలుఁడు సభాభవ నమున కేగినవార్త వింటిని. పట్టణమంతయు మథనకాలమున క్షీరార్ణవముఁబోలె ఘూర్ణిల్లుచున్నది. జనులెల్లరు సభామంది రమున కేగుచుండిరి. నేపోవుటకు మాత్రము మనసొప్పినది కాదు. నాయనా, వసంత! వారెట్టి తగనిపనులు నియమించుటకైనను జాలుదురుగాదా! వసంతా! నీమిత్రునకై నేగావించిన ప్రయ త్నములు ఫలోన్ముఖము లయ్యెనని నీకెఱిఁగించుటకుఁ బరుగున వచ్చితిని.

వసం——తండ్రీ, మానసౌఖా! ఎట్టిశుభవార్త చెప్పితివ య్యా. సవిస్తరముగ వచింపుము.

మాన——పురపాలకుల నొక్కొక్కరిని గృహంబులనో, వీధుల వెంబడినో, తదితరప్రదేశములనో కలిసికొని దీనాలాపములా డుచు, పితృవ్యథాసూచకములగు నశ్రుధారాపాతముల మన సుకరగించి, ధనముఁగొని తృప్తిఁ జెంది తనయునొసఁగుఁడని పరి పరివిధముల వేడితిని. గ్రామదేవతయన్నచోఁ బడి వచ్చువర్గ

మువారు సుతసేని పట్టువీడ్వరైరి. స్వలాభమునకై దేవునైన నమ్మవెఱవనివారు తమకు లాభముండునో యుండదోయని సందేహించిరి. సహృదయులగువారు విరోధి పెక్కులాపదల నుగ్రహించుటచే ననుగ్రహపాత్రుఁడని యంగీకరించిరి. ఉదారమానసులగు వారెంతయో కొంత ధనమొసఁగినచో విడువవచ్చునని వక్కాణించిరి. (వినుచు) ఆఁ, ఏమాకోలాహలము? అబ్బా, బ్రహ్మాండకర్పరము విసినట్లున్నదే.

వసం—లోకభయంకరుఁడగు రిపుఁడు గ్రుడ్డివానిసేఁతై పొడచూపుటచేతనో, తత్కృతమహాద్భుతకార్యములు వీక్షించుటచేతనో జనించిన యుద్రేకమై యుండనోపు.

మా గ—వసంత! వారునా సర్వస్వము గోరినను నీయసిద్ధముగనుంటిని. కన్నకొడుకు కారాగృహమునఁ గష్టములనుభవించునప్పుడు నేసౌధోపరిభాగముల విహరించుటకంటె, దరిద్రితాపీడితుఁడనయ్యు, దనూభవ సహవాససౌఖ్యమే వాంఛనీయముగదే. నాబృహన్నలు వెంటనిడుకొనిగాని యింటికేగువాఁడనుగాను. అతఁడే లేనిచో నాకీసర్వము నేల?

వసం—తండ్రులు తనయులసౌఖ్యమునకై ధనమార్జించెదరు. నీవందులకై వెచ్చించుచుంటివి. జనకులవార్ధక్యమునఁ దనయులు తత్పరిచర్యఁ గావించుట సహజము.

అంధత్వముచే నీకంటెను వార్ధక్యమనుభవించుచున్న నీకొడుకు వృద్ధుఁడవైననీపరిచర్యనేఁగోరుఁవాఁడు. ఎంతవిపరీతము.

మాన—విమత రణ్యాదవానలాయిత బలనికేతనములగు కేశపాశములు భుజోపరిభాగముల నలంకరింపఁ బూర్వకృత బృహత్కార్యములఁ బ్రశంసించుచు ముంగలనాసీనుఁడగు మత్కుమార రత్నమును వీక్షించుచు, నంధత్వలోపము కానరానటుల నాసటయగుటకన్న నెక్కుడు మహాభాగ్యమేమి? ఓకుమార! బలవిహీనములగు కేశములు మరల సత్వాఢ్యములై యంగరక్షక భటవర్గములట్లు ప్రకాశవంతములగుటచే దైవమీతని వృద్ధిఁగవిడనాడక యీతనిచే లోకవిఖ్యాతములగు కొన్ని పనులు చేయింపనున్నాఁడని నాదృఢవిశ్వాసము. ఇలను పగిది భగవత్కటాక్షమున్నచో దృష్టియు రాఁగలదు.

వసం—నీ యూహాలు విపరీతములుగావు. అడియాసలెంతమాత్రముగావు. తండ్రివగుట నీవిట్లభిలషింపఁజెల్లదే? నేనును నటులనే కోరుచుంటిని.

మాన—కుమార! నీమిత్రవాత్సల్య మే నెఱుఁగనిదా? (విని) అబ్బా ఏమాధ్వని? శివశివా! ఎంతమహారోదనము!

వసం—రోదనమునైద వేమి? మహాప్రళయము. ఎద్దియోమహోపద్రవము సంభవింపనోపు. గాయములు తగిలినటుల, బా

వులు సంభవించినటుల, ఘోరప్రవాదము లుత్పత్తిల్లినటుల, సర్వము వినాశమొందినటుల వివిధార్తారవములు వినవచ్చుచున్నవి.

మాన—అయ్యయ్యో! ఆకోలాహలమింకను జెలఁగుచున్నదే. హా వసంత! నాకుమారుఁడును మరణించు యుండఁడుగదా!

వసం—తండ్రి! అట్లనెద వేమి? నీతనయుఁడే సంహరించుచుండును. కాదేని బహువిధార్తస్వనములుత్పత్తిల్లనే!

మాన—వసంత! అనిర్వాచ్యమగు కష్టదశ సంప్రాప్తమైనది. కర్తవ్యమేమి? ఇటనాగుదమా? అటకేగుదమా?

వసం—తండ్రి! మన మటకుఁబోఁదగదు. పెనుసంకటమాపాలస్థానికులకే మూఁడినది. మనమిటనిర్భయులమై యుండవచ్చును. పునఃప్రాపిత నేత్రుఁడైనీతనూభవుఁడు శత్రువిధ్వంసముగావించుచుండుట నిశ్చయము.

మాన—అయ్యో! మనమెక్కడ, అట్టిసుఖవార్త వినుటెక్కడ?

వసం—భగవచ్చేష్టితములలో భావాతీతములగు నవియునుండునుగదా. ఇదియట్టిదె.

మాన—భగవంతుఁ డింతమాత్రము నిర్వహింపఁజేయఁగలఁడు కాని యట్లొనర్చునా, నమ్మకము చాలదు. గడియకాలము మేని కొంతవినఁగలము.

వసం—మంచిదైనను జెడ్డదైనను దెలియఁగలదు చెడ్డదైనచో వేగముగాఁ దెలియును. (చూచి) ఎవరాపరుగున వచ్చువారు?

వార్తాహరుఁడు—(ప్ర) అయ్యో, ఎటుపోదును? ఎందుఁజొత్తును? అభీభత్సమింకను గనులయెదుట నున్నదే. అయ్యో మానసాక! ఓ వసంత! ఉపద్రవమునుండి తప్పించుకొనుట కంధప్రక్రియఁ బరువెత్తినను మీరున్న స్థలమునకే రాగలిగితిని. దుఃఖకారణమొదవినచోఁ బరితపింప వలసినవారలయ్యుఁ దత్ప్రదేశమునకు దూరముగనుందురని మే దలఁచితిని.

మాన—ఏతన్మహోపద్రవావసరసంజాతమగు కఠోరరవమీ వఱకే వినియుంటిమి. ఉపోద్ఘాతములకేమి? అత్యాతురులము విషయమెఱిఁగింపుము.

వార్తా—మాటసరిగవచ్చుటలేదు—అబ్బా! ఇప్పటికి సుముఖుఁడనైతి వినుఁడు.

మాన—అయ్యో! సారాంశ మెఱిగింపఁగదే.

వార్తా—రాజాప్తురజన సమూహములొక్క మూర్తమునఁ జెల్లినవి.

మాన—ఆఁ. విరోధి మథన మార్య్యవంశస్థులకు సంతాపకారి కాదుకద?

వార్తా—పైసంగతి వివరించెద వినుము.

మాన—అప్పుణ్య పురుషుని నామాక్షరము లెయ్యవి?

వార్తా—బృహన్నలుఁడు.

మాన—అట్లయిన విచారమేమి? సంతోష సమయమే.

వార్తా—అయ్యో, మానసౌక! ఒక్కసారివచించినచో వ్యథావిహ్వలచిత్తుఁడవగు వృద్ధుఁడవు నీవెక్కడ మ్రగ్గదవోయని భయమగుచున్నది.

మాన—అరే. సగము సగము వినుటకన్న నెక్కుడు వేదన లేదు. త్వరగవచింపుము.

వార్తా—దుర్భాగ్యం. చెప్పుటకేమున్నది? బృహన్నలుఁడును సమసె.

మాన—హాదైవమా! నీబృహన్నలునే సంహరించితివా! ఇఁక నెవరి విమోచనకై పాటుపడువాఁడను? సర్వబంధులతాలవి

త్రమగు మృత్యువువలనం గాని నీకు బాధనిమోచన గాదయ్యో. వివిధాంకూర ప్రవర్ధన కారణమగు నీలమేఘము ప్రబల ప్రభంజన ప్రభావమున శకలీభూతమగు భంగి, మత్తనయాగమన కథా కర్ణనమునకై యువ్విళ్లూరుచుండిన మానసోత్సాహమంతయుం తన్మృత్యువార్తాశ్రవణమున మాటంగలిసె. అయ్యో! ఈదుఃఖాంతమెప్పుడో? వార్తాహర! బాలకుండెట్లుం జావనయ్యె? వీరోచితవిధమున నేగద? సార్థకాఖ్యుండగు మద్బృహద్బలుని నింతగా నాశ్వనేసిన యామహానుభావుండెవండు?

వార్తా—అతండన్యులచేం బొలియునా?

మాన—మిక్కుటముగ దస్సి ప్రాణముల నాపంజాలకపోయెనేమో, అయ్యో! వధవిధాన మెఱింగింపవేమి?

వార్త—తనచేతులారం గావించుకొనెను.

మాన—ఆత్మహత్యయే? అయ్యో! అట్టిదుస్థితియేలసంభవించె?

వార్త—సభాభవనస్తంభము గూడ బెటికినతోడనే పైకట్టడనుమీద బడెను. దానిక్రిందనుండుటచేం దానును వారితో విగత ప్రాణుండయ్యె.

మాన—హా, దైవమా! నిజలమే నీకనివార్యమయ్యెంగా తనయా! నీవెట్టి దారుణోపాయమాలోచించితివి. మిత్రమా! నీవంతయుం జూచివచ్చినవాండవు ఒకింత వచింపంగదోయి.

వార్త — అయ్యా, అవధరింపుము. మహోత్సవాలోకన కౌతూహలుఁడనై యరుణోదయమునఁ బురము వెరవనుసరించి పోవందొడంగితి. సహస్రకిరణ ప్రభామండితుఁడగు భానుమంతుఁడు యామినీకాంతానురాగ విశ్రాంతరాగుఁడై పూర్వాగిరిశృంగసంగతుఁడగుడు నేనునుదత్పురీద్వారసంగతుఁడనైతి. భేరీఝాంకార బంధురనినాదవిజృంభణము మహోత్సవము నెల్లెడలఁ జాటుచుండె. గాంభీర్యగుణ సంభావనీయ శుంభత్ప్రతాపుఁడగు సంబుధరాజును బాధించిన కుంభినీ సంభవచిత్తశుభంకరు పాదాంభోజ జంభరుఁడగు ప్రభంజనాత్మ సంభవుని ధిక్కరించు దోర్దర్పంబు జూపుటకై బృహన్నలుఁడు రావింపఁబడునని వింటిని. బిరుదుమగని యద్భుతవిధమున కెడఁదఁబదరి యూఁ దడబడుననుగులఁ గడమపుడమినడువ నెడలితి. అర్ధేందురేఖాకృతిని కాంతిలు సభాభవనము స్తంభయుగ్మముపై నాగియుండెను. అందుద్యోగాను క్రమణముగ నాసనము లేర్పఱుపఁబడినవి. శేషార్ధవలయము జనసామాన్యమునకుఁ దావలము. సామాన్యజనుఁడనగు నే నయ్యెడనే నిగూఢుఁడనైతి. భానుమంతుని రథ్యములును, మహోత్సవ రథచక్రములును ననురూపముగ సాగుచుండె. సంస్తవనీయప్రభావోదంచిత గ్రామదేవతా శుభకటాక్ష పరిసరణచే సమర్జిత విజయానంద నిమగ్నులై దేవతాప్రీత్యర్థము మృగవధమాచరించిన యావేళమునఁ బరమోత్సాహపరవశులై, మధురసాస్వాదనాయత్తచిత్త భ్రాంతు

లై బహువిధలీలావినోదములకుఁ గడంగిరి. రాజకీయభటోచిత వేషమున బృహద్బలుఁడయ్యెడ విడువఁబడె. శంఖకాహళనిస్వనములు సెలఁగుటయు శస్త్రహస్తులగు భటులిరువంకలఁ దీర్చియుండిరి. దిదృక్షాయత వివిధజనపిశాచవ్రాతాళి కాంతర్గతుండై బృహద్బలుఁడు దోఁచిన సందర్భసమయు సముచిత కోలాహలము మిన్నుముట్టె. వైరికుల కాంతారదవానలుఁడగు మేటిమగఁడు దిక్కులేని గ్రుడ్డియై మ్రోల నిలువఁగఁజేసిన గ్రామదేవతకర్పించిన కృతజ్ఞతాపూర్వక నమస్కారములు రోదసీకుహరమునకు మీఱి నిగిడె. బృహద్బలుఁడును తమానమమణీమండితుఁడై, ధీరతాతిరస్కృత మందర భూమీధరుఁడై నియమితస్థలమున నిలిచె నియమితకార్యము లసాధ్యములైనను దుస్సాధ్యములైనను, నవాఙ్మానసగోచర ప్రతాపావధీరిత మార్తాండుఁడగుటచే వాని నొక త్రుటికాలమున నిర్వహించి యనన్యసామాన్య పరాక్రమ గ్రైవేయాభరణ విభూషితుఁడయ్యె. అంత నతిశ్రాంతుఁడగుటఁ దదపనోదనకై స్తంభద్వయ మధ్యస్థునిఁగాఁ గాంచిరి. బాహుయుగ్మము స్తంభయుగ్మముపై సవరించి, పొదవి, శిరమువాల్చి, పరమేశ్వర చింతానిమగ్నుండుగనో, కార్యవివేచనా పరతంత్రుఁడుగనో కొంతవడి నిశ్చలుఁడై శిరోన్మీలనము గావించి గంభీరభాషణముల నిట్లు భాషించె—

గజాపుర పరిజననివహములార! భవదభీప్సితముల నెరవేర్చితి. అయ్యవి యాశ్చర్యధుర్యములు, సంతోషభాజనములునై యుండియుండును. ఇఁక మన్మనోభీష్టముగ ననసాధారణప్రజ్ఞ నెరపవలంటిమి. భీభత్సభయానకరసోత్పాదనము గావించెదనని యంగముల బిగఁబట్టి యుద్యుక్తుఁడయ్యె. తోడనే ధరాకంపనసంరంభముంబోని సంరంభమునఁ గంబముజంట పటునిటు నూప, యాకృష్టిక్రియా నిర్వాహణవిజయముఁ జేకొన్న నశనిసంకాశభీషణ ఘోషణముగ సభాభవనము నేలఁ గూలె. తదంతర సుఖోపవిష్టులగు పాంస్థానకోద్యోగ జనౌఘంబులు బంధుమిత్ర పుత్ర కళత్రాదివర్గంబులతో నశించిరి. వారలలో నుండియుండుటచే మన బృహద్బలుఁడమ్మహాప్రళయమును దప్పించుకొనలేకపోయె. ఇతరార్థస్థ జనసామాన్యమే మృత శేషము.

సూన — హా కుమార, బృహద్బలా! ప్రాణసంకటపడినను, కీర్తిదాయకముగఁ బగను సాధించితివి. చచ్చియో, బ్రదికియో, నీవ్రతము పూర్తిగావించి రిపుమృతకళేబర శయ్యాతలంబున యోగనిద్రఁ జెందుచుంటివే.

సశం — క్షుద్రదేవతారాధనాపరవశులై, మధుపానామోదితులై, మాంసాశనప్రమత్తులైన యయ్యవివేకుల మాయాసముద్రమగ్నులఁగావించి, పులిమీసలందియుయ్యెలలూఁగఁబో

పునటుల మారకుండగు వారితోఁ జెలగాటములాడు నుత్సాహము ప్రదర్శించి వారి నాశనమునకు వారినే కర్తలఁజేసిన యాలోకైకశరణ్యు నెంత పొగడినను పొగడవలదే? భగవదాగ్రహపాత్రులగు వారు మందీకృతజ్ఞానవంతులై తమకు శిక్ష నదారే విధించుకొనెదరు. అంధుఁడై, భగ్నమనోరథుఁడై, నిరాశాపరుఁడైయున్నను, దివ్యజ్ఞానమహితుఁడగుట నివురుగప్పిన నిప్పువలె నడగి యడఁగి యొక్కసారి తేజరిల్లెను. సౌజన్యమిట్టులనే ప్రకాశించును. నమ్రుఁడై, పరాజితుఁడై నిష్ప్రయోజనకారివలె, దోఁచినను నటయుగుడు పరిశమానీలకీలాసంకాశ తేజోవిరాజమానుఁడై, భస్మీకృత లోకసంతాపకానీకుఁడై ఘనత వహించును.

మానస—కృష్ణా, వసంతా! ఇది విచారించుటకు సమయముగాదు. విచారించుటకుఁ గారణము లేదు. బృహన్నలుఁడు బృహన్నలోచితవిధంబున వెలుఁగొందె. వీరజనవతంసుఁడు వీరమరణము గాంచె. శత్రుసమవర్తియై, పాలస్థాన కపటనాటకమును దుఃఖాంతముగ ముగించె. ఆర్యభూమి గౌరవము నిలుపునట్లుగ లోకదూష్యమగు దాస్యమును దొలఁగించె. ఇది సంతోషసమయము. తండ్రికి, వంశమునకు, సుస్థిరకీర్తివైభవము సంఘటించె.

పరమేశ్వరుఁడు సత్యప్రేమామృతవృష్టి గురియించు నీవ మయముకంటె సౌఖ్యావహమగునదెయ్యది? దుఃఖాశ్రువులురలనేల? రోదనమెంతమాత్రము దగదు. నికృష్టప్రజావు ప్రాప్తింపఁగదా వ్యథాంకురితచిత్తులమై విలపించుట. బృహన్నలవంటి మహానీయుఁడిట్టుల కృతార్థుఁడగుటకన్నఁ గావలసినదెయ్యది? మనమిక సమరక్షోణికిఁజని రిపుశోణితధారాభిషిక్తమగు తన్మృతకళేబరమును దీసి, నానావిధగంధబంధురతోయములఁ బవిత్రముఁగావింపవలయు. సేనానులు శక్తికొలఁది పరుగునఁబోయి బంధుమిత్రాద్యార్యజన సందోహముఁ దోడ్కొనివచ్చి, యపరసంస్కారార్థ మస్మద్గృహంబునకుఁ గొంపోవఁ బ్రయత్నములొనర్చెద. అందుఁ బవిత్రస్థలమున భూస్థాపనమొనరించి, కుంజులతావితరముల పొందుపఱచి, సంపాదిత వైరిశిరోవిభూషణములఁ బ్రతాపచిహ్నములుగ నలంకరించి, తత్కథావర్తనములగు గీతప్రబంధములఁ బాడవలయు. తద్గర్భనాగతజనసందోహముల కయ్యది పరోత్సాహజనకమై పరిఢవిల్లుఁగాక. పండుగదినముల నార్యకన్యకాజనము లీబృహన్నలాశ్రమమును సందర్శించి, కుసుమాదికములఁ బూజించి, భావ్యద్రోహముననఁగాచె యీతఁడిట్టి విపత్తుల కగ్గమయ్యెనని తలఁపోయుదురుగాక.

వస:—విజ్ఞానైకమూర్తియగు భక్తమానసవర్తి యెట్టుల బ్రవర్తించునోయని శంకయేల? సజ్జనావనసంకల్పరతుఁడగు భగ

వంతుఁడు భక్తహృదయానుకూలముగనే వర్తించును. ఆ డనటులఁ దోఁచియు, సమయోచితముగ సాయ మొసఁగును. దీనికి మన బృహన్నలచారిత్రమే తార్కాణము గాజాపురము నకిఁక నిరంతర దుఃఖము గాక సౌఖ్యమొదవునే? నిజపాదాంబుజాసవతుందిల మనోభృంగులగు నార్యభూమిజనంబులకు మనోవైకల్యమును మాన్పి శాశ్వతసుఖము లప్పరమేశ్వరుఁడా పాదించువాఁడు. ఆలోకము శాంతినొందుఁగాక!



14625